క్లుప్తంగా

టీచర్స్ ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక

గద్వాలటౌన్ : తెలుగు టీచర్స్ ఫోరం జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఫోరం జిల్లా అధ్యక్షుడిగా అనిమోని మహేందర్, ప్రధాన కార్యదర్శిగా అంబటి భానుప్రకాశ్, కోశాధికారిగా నాయుడుగారి జయన్న, ఉపాధ్యక్షులుగా నబీరసూల్, జహీర్ అహ్మద్, రాజగోపాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా వెంకటేష్, వెంకటస్వామి, మధుసూదన్, మహిళా ఉపాధ్యక్షులుగా వీణా కుమారి, విక్టోరియ, కార్యదర్శులుగా బలరాముడు, తాయన్న, సుధాకర్, మహ్మద్ హుస్సేన్, మహిళా కార్యదర్శులుగా పద్మావతి, నాగలక్ష్మి, గౌరవ సలహాదారులుగా రషీద్, మద్దిలేటి, కృష్ణమోహన్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పరామర్శ

అలంపూర్ : ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో మాజీ ఎంపీపీ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆంజనేయులును వారు సోమవారం పరామర్శించారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స తీసుకున్న అనంతరం ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో వారిని పరామర్శించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, నీలప్ప, రఘు రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

శాంతినగర్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.రమా ఓబులేష్ అన్నారు. కళాశాలలో ఈనెల 20న ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సోమవారం తెలిపారు. ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

19న శివాజీ జయంతి వేడుకలు

రాజోళి: ఈనెల 19న మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు జై శ్రీరామ్‌సేవా సమితి సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక భ్రమరాంబ ఆదివేశ్వర స్వామి ఆలయంలో 9 గంటలకు పూజా కార్యక్రమం, అనంతరం రక్తదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

డీఎస్సీ అభ్యర్థుల కేటాయింపు



గట్టు : మండలానికి 2008 డీఎస్సీకి చెందిన 19 అభ్యర్థులను కేటాయించినట్లు ఎంఈఓ ఎంఈఓ నల్లారెడ్డి తెలిపారు. సోమవారం ఎంపికైన అభ్యర్థులు ఎంఈఓ కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. కాంట్రాక్ట్ పద్ధతిలో మినిమం టైం స్కేల్ మీద వారు పనిచేయనున్నట్లు ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత



ఉండవెల్లి: మండలంలోని కలుగోట్ల నుంచి కర్నూల్‌కు ఆటోలో తరలిస్తున్న 2.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని బ్లూకోర్టు పోలీసులు పట్టుకున్నారు. సోమవారం కలుగోట్ల శివారులోని కర్నూల్‌కు అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని సీజ్ చేసి కర్నూల్‌కు చెందిన ఆటో డ్రైవర్ రమణపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేష్ పేర్కొన్నారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



అలంపూర్: జాతీయ రహదారిపై త్రుటిలో పెను ప్రమాదం తప్పిన ఘటన అలంపూర్ చౌరస్తాలో సోమవారం జరిగింది. మధ్యప్రదేశ్ ప్రాంతానికి చెందిన కొందు తుఫాన్ వాహనంలో కేరళ నుంచి తిరిగి వస్తుండగా అలంపూర్ చౌరస్తాలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిపై తుఫాన్ వాహన వెనుక టైరు ఊడిపోవడంతో డ్రైవర్ చాకచక్యంగా అదుపు చేయడానికి డివైడర్‌ను ఢీకొట్టాడు. ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. దీంతో పెనుప్రమాదం తప్పిందని ప్రయాణికులు పేర్కొన్నారు.

రహదారి ఇలా.. ప్రయాణం ఎలా?



23, 24 డిస్ట్రిబ్యూటర్ వద్ద ప్రమాదభరితంగా ఉన్న కెనాల్ రహదారి

- ఆర్డీఎస్ కెనాల్‌పై రక్షణ గోడలు కరువు
- ఎదురుగా వాహనాలు వస్తే రాకపోకలు కష్టమే
- అదుపు తప్పితే కెనాల్‌లోకి దూసుకెళ్లే ప్రమాదం

రాజోళి: నియోజకవర్గ పరిధిలోని ఆర్డీఎస్ కెనాల్‌పై చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మరమ్మతు పనుల ఆలస్యం కారణంగా కెనాల్‌పై ప్రయాణం ప్రమాదభరితంగా ఉందని రైతులు, ప్రయాణికులు వాపోతున్నారు. ఏమరపాటుగా వాహనం నడిపితే నేరుగా కాలువలోకి దూసుకెళ్లే ప్రమాదం ఉంటడంతో ఆందోళన చెందుతున్నారు. ఆర్డీఎస్ కెనాల్‌పై నిత్యం వందలాది వాహనాలు తిరగడమే కాకుండా దానికి సంబంధించిన అధికారులు కూడా పర్యవేక్షణకు తిరుగుతుంటారు. కానీ పలుచోట్ల కెనాల్ పూర్తిగా దిగువలోకి ఉండటం, రోడ్డు ఎత్తులో ఉండటం, కనీసం సూచికలు లేకపోగా.. ముళ్ల కంపలు పెరిగి, కాలువ కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో కెనాల్‌పై ప్రయాణం ప్రమాదభరితంగా మారిందని వాహనదారులు, రైతులు అంటున్నారు.

రక్షణ గోడలు కరువు..

ప్రధాన కెనాల్, సబ్ డిస్ట్రిబ్యూటరీల దగ్గర నుంచి మరోక వైపు కెనాల్ మళ్లించబడి ఉంటుంది. అక్కడ షెట్లర్లు కూడా ఉండటంతో చిన్నపాటి వంతెన నిర్మాణం చేసి కాలువ మళ్లించారు. అక్కడే ప్రధాన కాలువకు, మళ్లించబడిన కాలువకు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించారు. కాగా ఇవి నిర్మించి దశాబ్దాలు గడిచిపోయింది. కనీసం వాటికి మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి.

ఇబ్బందులు పడుతున్న రైతన్నలు..

కెనాల్‌లో నీరు ఉన్నప్పుడు ఎక్కువగా రాత్రి సమయంలో పంటలు తడిపేందుకు కాలువ మీదుగా వెళ్లాల్సి ఉంటుందని కెనాల్ రహదారిపై భయం భయంగా వెళ్లాల్సి వస్తుందని వాపోతున్నారు. మలుపుల వద్ద ముళ్ల కంపలు పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనిపించడం లేదని రైతులు పేర్కొన్నారు. ఆర్డీఎస్‌పై మరమ్మతుకు కేటాయించిన నిధుల్లో పలుచోట్ల పనులు చేస్తున్నప్పటికీ, ఎక్కువగా వాహనాలు తిరిగే చోట, రైతుల రాకపోకలు ఉన్న దగ్గర రక్షణ గోడలు నిర్మించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వీలైనంత త్వరగా రక్షణ గోడల నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

భారీ వాహనాలతో కష్టమే..



ఆర్డీఎస్ కెనాల్‌పై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. ముఖ్యం పంట కోతల సమయంలో భారీ వాహనాలు సైతం ఇదే దారి గుండా ప్రయాణించాల్సి ఉంటుంది. కొంచెం అదుపు తప్పితే నేరుగా కెనాల్‌లో పడిపోయే ప్రమాదం ఉంది. అధికారులు చర్యలు తీసుకుని రక్షణ గోడలు నిర్మించాలి.

– రాజు, పచ్చర్ల

రాత్రిళ్లు కష్టంగా ఉంటుంది..



రాత్రి సమయాల్లో పంటలు తడిపేందుకు వెళ్లినప్పుడు ఎదురుగా వచ్చే వాహనాలతో ఇబ్బంది తప్పడం లేదు. రక్షణ గోడలు కూలిపోవడంతో, వాహనాలు అదుపు తప్పే ప్రమాదముంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు త్వరగా వాటి నిర్మాణం పూర్తి చేయాలి. పలుచోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

–వెంకటేష్, తనగల

పనులు నడుస్తున్నాయి..

ఆర్డీఎస్ కెనాల్ మరమ్మతుల కోసం కేటాయించిన రూ.13 కోట్ల నిధుల్లో రక్షణ గోడల పనులు కూడా ఉన్నాయి. పలు చోట్ల నిర్మాణం పూర్తయ్యింది. ప్రస్తుతం కెనాల్‌లో నీరు ఉన్న కారణంగా పనులు నెమ్మదించాయి. వీలైనతంత త్వరగా పనులు పూర్తి చేసేలా చర్యలు చేపడతాం. రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తాం.

–వరుణ్ ఆర్డీఎస్, ఏఈఈ

పొదుపు డబ్బులు డ్రా చేసిన వీఓఏ



బ్యాంక్ ఖాతాలో విత్‌డ్రా చేసిన అమౌంట్ వివరాలు

ఉండవెల్లి: మండలంలోని తక్కశీల గ్రామంలోని మహిళా సంఘం పొదుపు ఖాతా నుంచి రూ. 9 వేలు వీఓఏ డ్రా చేయగా, మరో వీఓఏ ఫిర్యాదుతో విషయం బట్టబయలైంది. 7 నెలల క్రితం తక్కశీల గ్రామంలోని వీఓఏ పర్వీన్‌కు సంబంధం లేని పొదుపు సంఘం సభ్యుల ఖాతా నుంచి తీర్మానం చేసి లీడర్లతో డ్రా చేసి ఇప్పించుకున్నట్లు సమాచారం. కానీ పొదుపు సంఘం సభ్యులు ఒకే గ్రామంలో ఇద్దరు వీఓఏలు ఉండడంతో వారికి సమావేశాలు పెట్టే వీఓఏ సుధాకర్ ఈనెల 4న బ్యాంకులో పరిశీలించగా స్త్రీ నిధి కోసం బ్యాంక్ అకౌంట్‌లో రూ.9 వేల అమౌంట్ విత్‌డ్రా చేసినట్లు తెలియడంతో వీఓఏ సుధాకర్ ఆరా తీశారు. పొదుపు సంఘం లీడర్లను అడగడంతో వారు వీఓఏ–2 పర్వీన్, సీసీ వహీదా ఇద్దరు గతేడాది జూలైలో రూ.9 వేల అమౌంట్‌ను విత్‌డ్రా చేయించినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వీఓఏ–1 సుధాకర్ గద్వాల్ రెవెన్యూ కలెక్టర్ లక్ష్మీనారాయణకు ఈనెల 4న, పోలీస్ స్టేషన్‌లో ఈనెల 5న ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సీసీలు, వీఓఏలు ఇంకా ఎవరెవరూ ఎంత మంది పొదుపు సంఘాల అమౌంట్ డ్రా చేశారో అని పొదుపు సంఘాల సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయంపై ఏపీఎం కోటేశ్వరిని సోమవారం వివరణ కోరగా 7 నెలల క్రితం అమౌంట్ డ్రా చేసిన విషయం వాస్తవమేనని, మళ్లీ ఈనెలలో అమౌంట్ కట్టినట్లు తెలిపారు. ఇలాంటి తప్పిదాలు చేయకుండా వీఓఏలకు పోలీసులు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు.

ఇంటర్నల్ మార్కుల తనిఖీ

ధరూరు : మండల పరిధిలోని ఉప్పేరు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను ప్రత్యేక బృందం పరిశీలించింది. సోమవారం జీహెచ్ఎం విజయ్ కుమార్ నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం పాఠశాలను సందర్శించి మార్కులు పరిశీలించారు. ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థులు సాధించిన ప్రగతిని తెలుసుకున్నారు. స్లిప్ టెస్టుల వివరాలు క్షుణంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం గౌరీశంకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్



జిల్లెడుదిన్నెలో కేసీఆర్ జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

శాంతినగర్: తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్ అని మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం కేసీఆర్ జన్మదిన వేడుకలు వడ్డేపల్లి మండల పరిధిలోని జిల్లెడుదిన్నెలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్వాములు, వెంకటేష్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు..

గట్టు : తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ముసలంపల్లి అటవీ ప్రాంతంలో మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల, నియోజకవర్గ బీఆర్ఎస్ నేత బల్గెర హనుమంతునాయుడు 1000 మొక్కలు నాటారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

ఎర్రవల్లి: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు నాయకులు ఘనంగా నిర్వహించారు. కొండేరులో నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

కేటీదొడ్డి: మండలంలోని పాతపాలెం గ్రామంలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదినాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

మల్దకల్ : మండలంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా తాటికుంట జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు మధుసూధన్‌గౌడ్, వీరేష్ గౌడ్, శేఖర్ నాయుడు, తిరుమలేష్, మునినర్సింహులు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

ధరూరు : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ శారు. రైతుల గౌరవాన్ని కాపాడిన ఏకైక వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్ నాయుడు, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి..

గట్టు: పదో తరగతి వార్షిక పరీక్షలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం తప్పెట్లమొర్సు ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రిని స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ ఆదేశానుసారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోహన్‌గౌడ్, వీరేష్, అల్లిబాబు, లచ్చగౌడ్, శేఖర్, నర్సింహులు, నరేంద్ర, హరి తదితరులు పాల్గొన్నారు.



తప్పెట్లమొర్సులో ప్యాడ్లు, పెన్నులు అందుకున్న విద్యార్థులు

నూతన సబ్‌స్టేషన్ మంజూరు



సబ్‌స్టేషన్ ఉత్తర్వులు అందుకున్న మాజీ సర్పంచ్ తిక్కన్న, రైతులు

కేటీదొడ్డి: మండల పరిధిలోని సోంపురం గ్రామానికి 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైనట్లు మాజీ సర్పంచ్‌తిక్కన్న సోమవారం తెలిపారు. రైతుల సమస్యలు దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఉప ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లడంతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.354.71 లక్షల నిధులకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

మానవపాడు: మండలంలోని చిన్నపోతులపాడు గ్రామంలో సోమవారం డీసీసీ జనరల్ సెక్రటరీ మహ్మద్ సిరాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యతతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో శేఖర్, మల్దకల్, పరమేష్‌నాయుడు, హుస్సేన్‌పీర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

మానవపాడు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వైద్యుడు యాకుబ్‌బాషా ఆధ్వర్యంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శాంపిల్లను టీహబ్ వాహనం ద్వారా గద్వాల్‌కు పంపించినట్లు తెలిపారు. రక్తహీనతకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెలెన్, వీర్షన్, చంద్రన్న, మాబి, దేవమ్మ, నసీమ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో శివస్వాములు

మానవపాడు: మండలంలోని చెన్నిపాడు గ్రామంలో సోమవారం శివస్వాముల ఆధ్వర్యంలో మెట్లపూజ ఘనంగా నిర్వహించారు. అభిషేకాలు, శివ నామస్మరతో ఆలయం ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

పదో తరగతి ఎంతో కీలకమైంది



రేవులపల్లి ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న ఎంఈఓ రవీంద్రబాబు

ధరూరు : పాఠశాల స్థాయిలో పదో తరగతి ఎంతో కీలకమైందని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఇన్‌చార్జి ఎంఈఓ రవీంద్రబాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని రేవులపల్లి, భీంపురం తదితర గ్రామాల్లోని పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. పరీక్షలపై ఉన్న సందేహాలు నివృత్తి చేశారు. అపార్ ఐడీల ప్రక్రియ వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తిక్కవీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



ప్రభోత్సవంలో పాల్గొన్న భక్తులు

అయిజ: పట్టణంలోని తిక్కవీరేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి ప్రభోత్సవం కనుల పండువగా సాగింది. సోమవారం ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవాలు



పూజలో పాల్గొన్న

అయిజ: పట్టణ సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఐదవ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. వేదపండితులు సుప్రభాత సేవ, స్వస్తి పారాయణం, ఉత్సవమూర్తుల అభిషేకం చేశారు. అనంతరం కల్యాణ వేడుక జరిపించారు. పూర్ణాహుతి, మహా మంగళహారతి పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

సబ్జెక్ట్ మేళా ఎంతో దోహదపడుతుంది



సబ్జెక్ట్ మేళా పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

కేటీదొడ్డి: వినూత్న బోధన చేపట్టేందుకు విద్యార్థులకు సబ్జెక్ట్ మేళా ఎంతో దోహదపడుతుందని నందిన్నె కాంప్లెక్స్ హెచ్ఎం విజయభాస్కర్ అన్నారు. మండలంలోని సోంపురం పాఠశాలలో సోమవారం ఎంవీఎఫ్, విద్యాశాఖ ఆధ్వర్యంలో తెలుగు, గణితం సామాన్య శాస్త్రం, ఇంగ్లిష్ సబ్జెక్టుల వారిగా సబ్జెక్ట్ మేళా నిర్వహించి ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంవీఎఫ్ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



పాల్వాయిలో స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు

మల్దకల్ : మండలంలోని పాల్వాయి, మల్దకల్ జెడ్పీహెచ్ఎస్‌లలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్, ప్రధానోపాధ్యాయులు నర్సింహ్మాస్వామి, ఉపాధ్యాయులు రాజేశ్వర్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, నాగేశ్వరరావు, జాకీర్ హుసేన్, శుభ, రమణమ్మ, జయమ్మ, నర్సింహ్మారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, జలజ, వెంకటేష్, ఫాతి మున్నీసాబేగం, వీణాకుమారి, సోని భారతి తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీపై ప్రజావేదిక

ఇటిక్యాల: మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం– 14వ విడత సామాజిక తనిఖీపై ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అజార్ మొహియుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2023 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2024 మార్చి 31 వరకు ఉమ్మడి ఇటిక్యాల మండలంలో జరిగిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి నివేదిక రూపొందించినట్లు తెలిపారు. వాటికి సంబంధించిన పలు అంశాలను ప్రజావేదికలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి సమావేశానికి ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

వారంలోగా ఆక్రమణలు తొలగించాలి

ఆత్మకూర్: పట్టణంలోని రోడ్డుపై వ్యాపారులు ఆక్రమణలను వారం రోజుల్లోగా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేనిపక్షంలో కూల్చివేస్తామని మున్సిపల్ కమిషనర్ చికిరె శశిధర్ అన్నారు. సోమవారం వార్డు అధికారులు, పురసిబ్బందితో కలిసి స్థానిక వ్యాపారులకు నోటీసులు అందజేశారు. అమరచింత, కొత్తకోట, బస్టాండ్ వైపు రోడ్లపై ఉన్న షాపుల యజమానులు డ్రెయినేజీలపై మెట్లు, ర్యాంపులు, కంపౌండ్‌ను ఏర్పాటు చేసుకోవడంతో పాటు సామన్లు ఉంచుతున్నారని మండిపడ్డారు. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్లాస్టిక్ వాడితే చర్యలు..

వ్యాపార సముదాయాల్లో ప్లాస్టిక్ వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేశారు. ఈసందర్భంగా దుకాణ సముదాయాల్లో సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టి నలుగురు వ్యాపారస్తులకు జరిమానాలు విధించారు.

మండలానికి సబ్‌స్టేషన్లు మంజూరు

గట్టు: మండలానికి కొత్తగా రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరైనట్లు మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. రాయాపురం గ్రామ శివారులో 132/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌తో పాటుగా తుమ్మలచెరువు గ్రామ శివారులో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిలకు కృతజ్ఞతలను తెలియజేశారు.

సరిహద్దులో కొనసాగుతున్న తనిఖీలు

అలంపూర్ : బర్డ్‌ఫ్లూ నియంత్రణకు సరిహద్దులో తనిఖీలు నిరంతరం కొనసాగుతున్నాయి. అలంపూర్ చౌరస్తా సమీపంలోని పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద 44వ జాతీయరహదారిపై పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల నుంచి కోళ్లు, కోడిగుడ్లతో వచ్చిన వాహనాలను పరిశీలించి వెనక్కి పంపుతున్నారు.

శ్రీశైలం తరలిన శివ మాలధారులు



అమరచింత: మహాశివరాత్రిని పురస్కరించుకుని శివ మాలధారులు గ్రామాల్లో శివ మహాపడిపూజ అనంతరం పాదయాత్రగా శ్రీశైలం క్షేత్రానికి తరలి వెళ్తున్నారు. మక్తల్, నర్వ మండలాల్లోని ఆయా గ్రామాలకు చెందిన శివ మాలధారులు అమరచింత మీదుగా అల్లీపురం, కొత్తకోట మీదుగా పాదయాత్రగా బయలుదేరారు.

వృద్ధుడు అదృశ్యం.. కేసు నమోదు



కోళ్ల నర్సప్ప

కేటీదొడ్డి: వృద్ధుడు అదృశ్యమైన సంఘటన మండలంలోని నందిన్నెలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మాదిగ కోళ్ల నర్సప్ప ఈనెల 8న శనివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకి లభించలేదు. ఈ నేపథ్యంలో నర్సప్ప కుమారుడు గోకరప్ప సోమవారం ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆచూకి తెలిసిన వారు కేటీదొడ్డి పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.